# మన చౌరాస్తా

తెలుగు దినపత్రిక

సంపుటి : 01 | సంచిక : 144 | ఎడిటర్ : ఉప్పలంచి నరేందర్ | బుధవారం, 22 ఏప్రిల్ 2026 | పేజీలు : 4




గురుకులాన్ని సందర్శించిన కలెక్టర్

2

# 'పట్టు' రైతులను అన్ని విధాల ఆదుకుంటాం..

- 'మన చౌరాస్తా' కథనానికి అధికారుల స్పందన
- త్వరలో ఈ-మార్కెట్ విధానాన్ని తెస్తాం..

**జనగామ, మన చౌరాస్తా :**

పట్టు రైతులను అన్ని విధాలా ఆదుకుంటామని జనగామ జిల్లా ఉద్యాన పట్టు పరిశ్రమల శాఖ అధికారి జె.రవి కాంత్, జిల్లా పట్టు గూళ్ల విక్రయ కేంద్రం అధికారి సి.హెచ్ నవీన్ పాల్ రెడ్డి తెలిపారు. పట్టు రైతులకు జరుగుతున్న అన్యాయంపై ఈ నెల 19న 'మన చౌరాస్తా' దినపత్రికలో 'పట్టు రైతుల నిలువు దోపీడి' అనే శీర్షికతో వచ్చిన కథనానికి అధికారులు స్పందించి వివరణ ఇచ్చారు. పట్టు గూళ్ల ధరలు మార్కెట్ పరిస్థితులు, నాన్యత, డిమాండ్ ను బట్టి ఉంటాయని తెలిపారు. ఆంధ్రాలోని హిందూపూర్, ఇతర రాష్ట్రాలతో పోలిస్తే తెలంగాణలో ధరలో తేడా ఉండడం సహజం అన్నారు. కానీ, రైతులు పేర్కొన్నట్లుగా ధరల్లో రూ.150 నుండి రూ.200 వరకు వ్యత్యాసం ఉండదన్నారు. కేవలం కొన్ని సమయాల్లో మాత్రమే రూ.80 నుండి రూ.100 వ్యత్యాసం ఉంటుందన్నారు. ఇది ప్రభుత్వ నిర్లక్ష్యం లేదా తప్పు వల్ల జరిగేది కాదని స్పష్టం చేశారు. ప్రస్తుతం తెలంగాణలో 2, 3 రీలింగ్ యూనిట్లు మాత్రమే మనుగడలో ఉండటంతో ఇద్దరు లేదా ముగ్గురు రీలర్లు మాత్రమే మార్కెట్ లోకి వస్తున్నారని తెలిపారు. పోటీ పెద్దగా లేకపోవడంతో ధరల్లో వ్యత్యాసం ఉంటుందన్నారు. జూన్ నాటికి తెలంగాణ రాష్ట్రంలో 10 కొత్త రీలింగ్ యూనిట్లను ప్రారంభించనున్నట్టు తెలిపారు. దీనితో పాటు, ప్రభుత్వ మార్కెట్ లో పారదర్శక విధానాలతో వేలం నిర్వహించడం ద్వారా రైతులకు నాణ్యమైన ధరలు లభించేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. జూన్ నెలాఖరులోగా తెలంగాణలో మరో 10 రీలింగ్ యూనిట్లను ప్రారంభించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. అలాగే పట్టు రైతులకు నాణ్యమైన ధరలు అందించేందుకు హిందూర్‌లో మాదిరిగా ఇక్కడ కూడా ఈ-మార్కెట్ విధానాన్ని తీసుకొచ్చేందుకు చర్యలు తీసుకుంటున్నట్టు పేర్కొన్నారు.



మన చౌరాస్తా

తెలుగు దినపత్రిక

'పట్టు' రైతుల నిలువు దోపిడీ

...టుగూళ్ల ధరల తగ్గింపుపై ఆగ్రహం

...జనగామలో ధర్నా

...గామ, మన చౌరాస్తా : జనగామ జిల్లా కేంద్రంలోని హైదరాబాద్ పట్టు పరిశ్రమల శాఖ ...లయం వద్ద పట్టుగూళ్ల ధరలు తగ్గించడా... రాష్ట్రంలోని పలు జిల్లాలకు చెందిన ... శనివారం వరంగల్-హైదరాబాద్ ప్రధాన రహదారిపై ధర్నాకు దిగారు. సిద్దిపేట, ...ంగల్, సూర్యాపేట, కరీంనగర్, కంభం, ...పల్లి తదితర ప్రాంతాల నుంచి వచ్చిన సుమారు 30 మంది రైతులు తమ పట్టుగూళ్లను విక్రయించేందుకు జనగామ మార్కెట్‌కు తీసుకువచ్చారు. ... వివరాల ప్రకారం, ...

అన్యాయమని రైతులు వ్యాపారులను ప్రశ్నిస్తూ వాగ్వాదానికి దిగారు. రెండు ఎకరాల్లో పట్టు సాగు చేయడానికి నెలకు సుమారు రూ.50 వేల వరకు ఖర్చవుతుందని, కానీ సుమారు 100 కిలోల దిగుబడి మాత్రమే వస్తుందని తెలిపారు. ఈ పరిస్థితుల్లో ధరలు తగ్గించడం వల్ల పెట్టుబడులు కూడా రాకపోవడం... ...లు ఎదు...

బాధాకరమని పేర్కొన్నారు. రైతులు పట్టు గూళ్లతో రహదారిపైకి దిగడంతో ట్రాఫిక్‌కు అంతరాయం కలిగింది. పరిస్థితి ఉద్రిక్త... మారడంతో వ్యాపారులు క్వింటాల్‌కు రూ.30 పెంచుతామని సూచించగా, రైతులు కనీసం రూ.50 పెంచాలని డిమాండ్ చేశారు. చర్... ఫలిం... ...రైతులు సుమారు...



## ధాన్యం, మక్కల కొనుగోళ్లు సజావుగా సాగాలి

- టోకెన్ విధానాన్ని పాటించాలి
- కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

2 లో



## ఎమ్మెల్యే కడియం శ్రీహరి విస్తృత పర్యటన

- పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు

3

## తెలంగాణలో ఆర్టీసీ సమ్మె సైరన్

2

తెలంగాణలో ఆర్టీసీ కార్మికులు సమ్మె బాట పట్టడంతో రవాణా వ్యవస్థ స్తంభించిపోయింది. ప్రభుత్వంతో జరిపిన చర్చలు విఫలం కావడంతో, కార్మికులు తమ నిరసనను ఉధృతం చేశారు. ముందుగా ప్రకటించినట్లే తెలంగాణ ఆర్టీసీ కార్మిక సంఘాల జేఏసీ సమ్మెకు పిలుపునిచ్చింది. దీంతో రాష్ట్రవ్యాప్తంగా బస్సులు డిపోలకే పరిమితమయ్యాయి. తెలంగాణలో ఆర్టీసీ కార్మికులు సమ్మె బాట పట్టడంతో రవాణా వ్యవస్థ స్తంభించిపోయింది.



# కదలని బస్సులు

■ ఆర్టీసీ సమ్మె షురూ.. ■ విలీనం అయ్యేదాకా తగ్గేదే లేదన్న నేతలు..

**హైదరాబాద్, మన చౌరాస్తా :** తెలంగాణలో ఆర్టీసీ కార్మికులు సమ్మె బాట పట్టడంతో రవాణా వ్యవస్థ స్తంభించిపోయింది. ప్రభుత్వంతో జరిపిన చర్చలు విఫలం కావడంతో, కార్మికులు తమ నిరసనను ఉధృతం చేశారు. ముందుగా ప్రకటించినట్లే తెలంగాణ ఆర్టీసీ కార్మిక సంఘాల జేఏసీ సమ్మెకు పిలుపునిచ్చింది. దీంతో రాష్ట్రవ్యాప్తంగా బస్సులు డిపోలకే పరిమితమయ్యాయి. తెలంగాణలో ఆర్టీసీ కార్మికులు సమ్మె బాట పట్టడంతో రవాణా వ్యవస్థ స్తంభించిపోయింది. ప్రభుత్వంతో జరిపిన చర్చలు విఫలం కావడంతో, కార్మికులు తమ నిరసనను ఉధృతం చేశారు. ముందుగా ప్రకటించినట్లే తెలంగాణ ఆర్టీసీ కార్మిక సంఘాల జేఏసీ సమ్మెకు పిలుపునిచ్చింది. దీంతో రాష్ట్రవ్యాప్తంగా బస్సులు డిపోలకే పరిమితమయ్యాయి. ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటుండగా, ప్రభుత్వం, జేఏసీ మధ్య ప్రతిష్టంభన కొనసాగుతోంది. మంగళవారం రాత్రి ప్రభుత్వ కమిటీతో జరిగిన చర్చలు ఎటువంటి ఫలితాన్ని ఇవ్వలేదు. సమస్యల పరిష్కారానికి అధికారులు 4 వారాల సమయం కోరగా, దీనిని జేఏసీ ఖరాఖండిగా తిరస్కరించింది. కమిటీల పేరుతో ప్రభుత్వం కాలయాపన చేస్తోందని, గత్యంతరం లేకే సమ్మెకు వెళ్తున్నామని జేఏసీ నేతలు స్పష్టం చేశారు. "మేము కొత్త కోర్కెలేవీ కోరడం లేదు,




కేవలం ప్రభుత్వ మేనిఫెస్టోలో ఉన్న హామీలనే అమలు చేయమంటున్నాము" అని జేఏసీ వైస్‌చైర్మన్ థామస్‌రెడ్డి పేర్కొన్నారు. ప్రభుత్వం 'ఎస్మా' (ESMA) ప్రయోగించి తమను భయపెట్టాలని చూస్తోందని, అయితే ఎటువంటి బెదిరింపులకు లొంగబోమని కార్మిక సంఘాలు తేల్చిచెప్పాయి. డిమాండ్లు నెరవేరే వరకు సమ్మె విరమించే ప్రసక్తే లేదని వారు స్పష్టం చేస్తున్నారు.

### ప్రధాన డిమాండ్లు ఇవే..

**విలీనం :** ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయాలి.

**వేతన సవరణ :** 30% ఫిట్‌మెంట్‌తో వేతన సవరణ అమలు చేయాలి.

**ఉద్యోగ భద్రత :** ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా పెన్షన్, బెనిఫిట్స్ అందించాలి.

**బకాయిల విడుదల :** పెండింగ్‌లో ఉన్న బకాయిలను వెంటనే చెల్లించాలి.

**మహాలక్ష్మి పథకం :** ఉచిత బస్సు ప్రయాణ పథకానికి నెలకు రూ. 350 కోట్లు కేటాయించాలి.

**ప్రైవేటీకరణ నిరోధం :** హైదరాబాద్ జోన్‌లో ప్రైవేట్ ఎలక్ట్రిక్ బస్సులను అనుమతించకూడదు.



## రాయపర్తి గురుకులాన్ని సందర్శించిన

# కలెక్టర్ డాక్టర్ సత్య శారద

**వరంగల్, మన చౌరాస్తా :** వరంగల్ జిల్లా రాయపర్తి మండల కేంద్రంలోని తెలంగాణ ప్రభుత్వ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల మరియు కళాశాలను జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మంగళవారం ఆకస్మికంగా సందర్శించారు. పాఠశాలలో విద్యార్థులకు అందుతున్న విద్యా బోధన తీరును కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. తరగతి గదులకు వెళ్లి విద్యార్థులతో ముచ్చటించి, వారి విద్యా సామర్థ్యాలను పరీక్షించారు. విద్యార్థుల వసతి గృహాలు (హాస్టల్), స్నానపు గదులు మరియు పరిసరాల పరిశుభ్రతను ఆమె స్వయంగా పరిశీలించారు. విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలని సిబ్బందిని ఆదేశించారు. మధ్యాహ్న భోజన పథకం అమలు తీరును, వంటశాల నిర్వహణను తనిఖీ చేశారు. విద్యార్థులకు మెనూ ప్రకారం పౌష్టికాహారం అందించాలని, నాణ్యత విషయంలో రాజీ పడకూడదని వార్డెన్ మరియు వంట సిబ్బందికి స్పష్టం చేశారు. పాఠశాల హాజరు పట్టికలు, స్టాక్ రిజిస్టర్లను తనిఖీ చేసి, విధుల్లో నిర్లక్ష్యం వహించవద్దని అధికారులను హెచ్చరించారు. ఈ పర్యటనలో స్థానిక తహసీల్దార్, ఎంపీడీఓ, పాఠశాల ప్రిన్సిపాల్ మరియు ఇతర రెవెన్యూ, విద్యాశాఖ అధికారులు పాల్గొన్నారు.



# కొనుగోళ్లు ప్రారంభించాలి

### సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యులు బొట్ల శేఖర్

**నర్మెట్ట, మన చౌరాస్తా :** రైతులు పండించిన ధాన్యాన్ని ప్రభుత్వం వెంటనే కొనుగోలు చేసి రైతన్న ఆదుకోవాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బొట్ల శేఖర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం రోజున నర్మెట్ట మండల కేంద్రంలో ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సిపిఎం బృందం సందర్శించి రైతులతో మాట్లాడి అనంతరం శేఖర్ మాట్లాడుతూ రైతులు ఎన్నో ఇబ్బందులు పడి వరి పంట వేసి ధాన్యాన్ని అమ్ముకోవడానికి ప్రభుత్వకొనుగోలు కేంద్రాలకు తీసుకువస్తే రోజుల తరబడి దాన్యం కొనుగోలు చేయకపోవడంతో రైతులు ఎండలో తీవ్రమైనటువంటి ఇబ్బంది పడుతున్నారని అన్నారు. ప్రైవేటు వ్యాపారస్తులు తక్కువ ధరలకు ధాన్యం కొనుగోలు చేయడంతో రైతులు పెద్ద ఎత్తున నష్టపోయారని అన్నారు. కావున వెంటనే ప్రభుత్వం స్పందించి ధాన్యం కొనుగోలు ప్రారంభించి ధాన్యం లిఫ్ట్ అయిన వెంటనే రైతుల ఖాతాలో డబ్బులు జమ చేయాలని కొనుగోలు కేంద్రాల్లో కనీస సౌకర్యాలు కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు ప్రజ్ఞాపురం నరసింహులు, మండల కమిటీ లు బండి నాగరాజు, ఇరుగు కృష్ణమూర్తి, గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి అడ్మిరా సురేష్ నాయక్, సిపిఎం నాయకులు మేకల రమేష్, మేకల రాజు పాల్గొన్నారు.

# కొనుగోళ్లు సజావుగా సాగాలి

### టోకెన్ విధానాన్ని పాటించాలి

### కలెక్టర్ సందీప్ కుమార్ ఝా



**జనగామ, మన చౌరాస్తా :** తేమ శాతం వచ్చిన నాణ్యమైన ధాన్యాన్ని... వేగవంతంగా మద్దతు ధరకు కొనుగోలు చేయాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అన్నారు . మంగళవారం లింగాల ఘనపూర్ మండలం కుందారం, నేలపోగుల, వనపర్తి గ్రామాలలో ఏర్పాటు చేసిన ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాలను కలెక్టర్ ఆకస్మికం గా సందర్శించి... కేంద్రాలలో నిర్వాహకుల పని తీరు, మౌలిక వసతులు మొదలైన వాటిని పరిశీలించారు . ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం రైతుల వద్ద నుంచి నిబంధనల ప్రకారం ధాన్యం కొనుగోలు చేసి మద్దతు ధర చెల్లిస్తుం దని, ఈ క్రమంలో రైతుల వద్ద నుంచి నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు చేసేలా కేంద్రాల నిర్వహకులు చర్యలు తీసుకోవాలన్నారు. ఎలాంటి ఆలస్యం లేకుండా పక్కాగా టోకెన్ విధానాన్ని అనుసరిస్తూ... ధాన్యం కొనుగోలు ప్రక్రియ సజావుగా జరగాలన్నారు. ధాన్యం విక్ర యించేందుకు కొనుగోలు కేంద్రాలకు వచ్చే రైతుల సౌకర్యార్థం తాగునీరు, నీడ, మౌలిక వసతులు కల్పించడంతో పాటు గన్నీ సంచులు, టార్పాలి న్లు, తూకం యంత్రాలు, తేమ యంత్రాలు, ప్యాడి క్లీనర్లు ఇతర సదుపాయాలు ఉండాలని రైతులకు ఎలాంటి ఇబ్బంది తలెత్తకుండా కొను గోలు ప్రక్రియ చేపట్టాలని కలెక్టర్ తెలిపారు.







## జనగామలో ధాన్య రాశులు..

జనగామ జిల్లా కేంద్రంలో వరి కోతలు జోరందుకున్నాయి. దీంతో కొనుగోలు కేంద్రాలకు భారీగా ధాన్యం తరలి వస్తోంది. వడ్ల కొనుగోలుకు జిల్లా యంత్రాంగం ఇప్పటికే అన్ని మండలాల్లో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తోంది. దీనిపై కలెక్టర్ సందీప్ కుమార్ ఝా సైతం ప్రత్యేక దృష్టి సారించి కోనుగోళ్లపై ప్రత్యేక సమీక్షలు నిర్వహిస్తూ అధికారులను అప్రమత్తం చేస్తున్నారు. రైతులకు టోకెన్లు ఇచ్చి ఎలాంటి ఇబ్బందులు పడకుండా చూస్తూ కొనుగోలు ప్రక్రియ పూర్తి చేయాలని అధికారులకు ఆదేశాలిచ్చారు. ఇక జనగామ వ్యవసాయ మార్కెట్ రెండు రోజు కింద ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రానికి పెద్ద ఎత్తున ధాన్యం వచ్చి చేరింది. జనగామ మండలంలో చీటకొడూరు, యశ్వంతాపూర్, జనగామ టౌన్ కోసం ఏర్పాటు చేసిన ఈ కేంద్రానికి వేరే మండలాలకు చెందిన రైతులు సైతం వడ్ల తెస్తున్నారు. దీంతో మార్కెట్ యార్డు మొత్తం ధాన్యం రాశులతో నిండిపోయింది. అధికారులు వెంటనే కొనుగోళ్లు చేపట్టాలని రైతులు కోరుతున్నారు. - జనగామ, మన చౌరాస్తా



## కడియం బిజీ బిజీ..

స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి, ఎంపీ కడియం కావ్య మంగళవారం నియోజకవర్గంలో విస్తృత పర్యటన నిర్వహించారు. రఘునాథపల్లి, లింగాలఘణపురం మండలాల్లోని ఆయా గ్రామాల్లో అభివృద్ధి పనులు, ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించారు. ఘునాథపల్లి మండల కేంద్రంలో డిస్ట్రిక్ట్ కో-ఆపరేటివ్ సెంట్రల్ బ్యాంక్ నూతన బ్రాంచ్ ను ఎంపీ ప్రారంభించారు.









## దరువు అంజన్నకు కవి 'పెట్లోజు' పురస్కారం

**జనగామ, మన చౌరాస్తా :** కవులు కళాకారుల ఐక్యవేదిక జనగామ జిల్లా ఏడవ వార్షికోత్సవం సందర్భంగా కవి హృదయం సాహిత్య వేదిక అందిస్తున్న దివంగత సామాజిక కవి ఆదర్శ ప్రభుత్వ ప్రధానోపాధ్యాయులు పెట్లోజు వెంకటాచారి స్మారక పురస్కారాన్ని హైదరాబాద్ రవీంద్ర భారతి ప్రధాన వేదికలో సోమవారం రాత్రి జరిగిన 25 వసంతాల దరువు జాతరలో ఓయూ ఉద్యమ నేత, ప్రజావాగ్గేకారులు, కవి,గాయకులు దరువు అంజన్నకు ప్రదానం చేశారు. ఈ అవార్డు విమలక్క, నల్గొండ గద్దర్, తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి చేతుల మీదుగా కవి హృదయం సాహిత్య వేదిక అధ్యక్షులు పెట్లోజు సోమేశ్వరాచారి, కవులు కళాకారుల ఐక్యవేదిక అధ్యక్షులు జి. కృష్ణ, ప్రముఖ వ్యాఖ్యాత, కవి డాక్టర్ వేముల సదానందం, జనగామ యువ సంగీత దర్శకుడు చిలుమోజు సాయికిరణ్, రాగ సుధా జానపద సాంస్కృతి కళా సంస్థ అధ్యక్షులు గజవెల్లి ప్రతాప్ అందించారు. అనంతరం ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన తెలంగాణ టూరిజం, సంస్కృతి, ఆర్కియాలజీ, మంత్రి మంత్రి జూపల్లి కృష్ణారావు కి ఐక్యవేదిక ఏడవ వార్షికోత్సవ ప్రత్యేక సంచికను అందించారు. జనగామకు దక్కిన గొప్ప గౌరవంగా శ్రీ శ్రీ కళా వేదిక జనగామ జిల్లాశాఖ అధ్యక్షులు లగిశెట్టి ప్రభాకర్, అభినందన సోషల్ సర్వీస్ అధ్యక్షులు అయిలా సోమనరసింహచారి, కవులు అంకాల సోమయ్య, పొట్టబత్తిని భాస్కర్, రంగరాజు ప్రసాద్, గడ్డం మనోజ్ కుమార్, తాళ్లపల్లి లక్ష్మణ్ గౌడ్, యాదయ్య పలువురు అభిప్రాయపడ్డారు.




## హన్మంతాపూర్ బడిలో గ్రాడ్యుయేషన్ డే

**నర్మెట, మన చౌరాస్తా :** జనగామ జిల్లా నర్మెట్ట మండలంలోని హన్మంతాపూర్ ప్రాథమిక పాఠశాలలో ఐదవ తరగతి విద్యార్థులకు వీడ్కోలు, గ్రాడ్యుయేషన్ డే వేడుకల సమావేశం ప్రధానోపాధ్యాయుడు దూడల రమేష్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు కీర్తి రమేష్ పాల్గొని మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో మెలిగి జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ప్రాథమిక ప్రాథమిక విద్యలో రాటుదేలితేనే ఉన్నత విద్యాభ్యాసం తేలికవుతుందని అన్నారు. మొత్తంలో ఈ గ్రాడ్యుయేషన్ వేడుకలు చిన్నది విద్యార్థులలో ఉన్నత లక్ష్యాలు సాధించాలనే తపనను చిన్ననాటి నుంచే కలిగిస్తాయని అన్నారు. అనంతరం వారికి సర్టిఫికెట్లను,మెమొంటోలను అందజేశారు.ఈ కార్యక్రమాల్లో ఉపాధ్యాయులు పి. విద్యావతి, టీ. ఆరోగ్యమ్మ అంగన్వాడీ టీచర్స్ మమత, సంధ్య ఆయాలు అనిత, స్వప్న, ఐలమ్మ విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## సగర భగీరథ మహర్షి జయంతిని విజయవంతం చేయాలి



**కరీంనగర్, మన చౌరాస్తా :** సగర భగీరథ మహర్షి జయంతిని విజయవంతం చేయాలని సగర సంఘం కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు దేవునూరి శ్రీనివాస్ సగర కోరారు. ఈ మేరకు కరీంనగర్‌లో కలిసి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కలెక్టర్ చిత్రామిశ్రాను కలిసి వినతిపత్రం అందజేయడంతో పాటు అన్ని గ్రామాల్లో వాల్‌పోస్టర్లు, కరపత్రాలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 23న సగర భగీరథ మహర్షి జయంతి సందర్భంగా ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడం గొప్పవిషయమన్నారు. కరీంనగర్ జిల్లా కలెక్టరేట్ లో గురువారం నిర్వహించి కార్యక్రమానికి సగర బంధువులతో పాటు అన్ని వర్గాల ప్రజలు అధిక సంఖ్యలో విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమాల్లో జిల్లా బీసీ సంక్షేమశాఖ అధికారి అనిల్ ప్రకాష్ కిరణ్, సగర సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కట్టరాజు సగర, జిల్లా కోశాధికారి కాటిపెల్లి కుమారస్వామి సగర తదితరులు పాల్గొన్నారు.




## జూన్ 11న డ్రాగన్ విడుదల

ఎన్టీఆర్ కథానాయకుడిగా ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో రూపొందుతోన్న పీరియాడిక్ యాక్షన్ డ్రామాగా రానున్న డ్రాగన్ చిత్రం కొత్త విడుదల తేదీని నిర్మాణ సంస్థ తాజాగా ప్రకటించింది. ఈ సినిమాను వచ్చే ఏడాది జూన్ 11న విడుదల చేయనున్నట్లు తెలిపింది. తుపాను తన లక్ష్యాన్ని కనుగొంది. 2027 జూన్ 11న థియేటర్‌లలో తుపాను రావడం ఖాయం అంటూ కొత్త విడుదల తేదీతో పాటు ఓ అప్‌డేట్‌ను పంచుకుంది. మే 20న ఎన్టీఆర్ పుట్టినరోజు సందర్భంగా గ్లింప్స్ విడుదల చేయనున్నట్లు తెలిపింది. మొదట ఈ సినిమాను ఈ ఏడాది సంక్రాంతికి విడుదల చేయాలని మేకర్స్ భావించారు. భారీస్థాయిలో ఈ ప్రాజెక్ట్ తెరకెక్కుతుండడంతో దీన్ని ఈయేడాది జూన్ 25కు వాయిదా వేశారు. అయితే ఇంకా షూటింగ్ పూర్తికాకపోవడం.. పోస్ట్ ప్రొడక్షన్ పనులు మిగిలిఉండడంతో ఇప్పుడు వచ్చే ఏడాదికి వాయిదా వేశారు. ప్రశాంత్ నీల్ మేకింగ్ విషయంలో ఎక్కడా రాజీపడకుండా దీన్ని రూపొందిస్తున్నారు. సినిమా ఆలస్యమైనా.. అభిమానులు కోరుకునేలా ఉండేలా చూస్తున్నారు.ఈ చిత్రంలో ఎన్టీఆర్‌కు జోడీగా రుక్మిణీ వసంత్ నటిస్తున్నారు. 'డ్రాగన' అనే పేరు ప్రచారంలో ఉంది. మైత్రీ మూవీ మేకర్స్, ఎన్టీఆర్ ఆర్ట్స్ సంయుక్తంగా నిర్మిస్తోన్న ఈ సినిమా కోసం ఎన్టీఆర్ తన లుక్ మార్చుకున్నారు. బరువు తగ్గి నాజూగ్గా కనిపిస్తున్నారు. ఇటీవల తన జిమ్ ఫొటో విడుదల చేయగా అది వైరల్ అయింది. దీంతో సినిమాపై భారీ అంచనాలు నెలకొన్నాయి.

Printed and Published by **UPPALANCHI POORNIMA** on behalf of UPPALANCHI POORNIMA, Printed at Hamara Warangal Printers and Graphics H.no.25-8-182, Balaji Nagar, Kazipet, Warangal, 506003., Published at H.No.4-8-65, Dharmakancha, Jangaon, Jangaon District. Telangana, 506167, Editor : **UPPALANCHI NARENDER**. Ph : **8555800812**, RNI : **TGTEL/25/A4350**